పత్రికాప్రకటన కాకినాడ, 6.2.2019

ఈనెల 9, 10 తేదీల్లో ప్రభుత్వ శెలవు దినాలలో కూడా శాసన మండలి పట్టభద్రుల నియోజక వర్గ ఓటరు జాబితాలలో ఓటర్ల నమోదు ప్రక్రియ జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి తెలిపారు.

బుధవారం మధ్యాహ్నం తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజక వర్గ ఈఆర్‌ఓ, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి తమ ఛాంబరులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఉపాధ్యాయ, ఉద్యోగ, న్యాయవాదుల, రిటైర్డు ఉద్యోగుల సంఘాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి నియోజక వర్గ ఓటర్ల జాబితా నమోదుకు ఎన్నికల కమీషన్ జారీ చేసిన సవరించిన షెడ్యూల్‌ను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సవరించిన షెడ్యూల్ ప్రకారం గత జనవరి 10వ తేదీన ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితా పై ఫిబ్రవరి 10వ తేదీ వరకూ క్లెయిములు, అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని, వాటి పరిశీలన ఫిబ్రవరి 17 నాటికి పూర్తి చేసి, ఫిబ్రవరి 20వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 9, 10 తేదీలు ప్రభుత్వ శెలవు దినాలు అయినప్పటికీ ఓటరు నమోదు కార్యక్రమం డిఆర్‌ఓ, సబ్‌కలెక్టర్, ఆర్‌డిఓ, తహాశీల్దార్, యండిఓ, యంఈఓ, మున్సిపల్ కమీషనర్ల కార్యాలయాలలో యధావిధిగా జరుగుతుందని, 10వ తేదీ సాయంత్రం 5 గం.ల వరకూ ధరఖాస్తుల స్వీకరిస్తారని తెలిపారు. 1.11.2018 తేదీకి కనీసం 3 సంవత్సరాల ముందు గ్రాడ్యుయేషన్ లేదా తత్సమాన అర్హత పొందిన వారు ముందు తెలిపిన ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓ, డిజిగ్నేటెడ్ అధికారుల కార్యాలయాల్లో ఫారమ్-18 ధరఖాస్తుతో నమోదు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు తమ విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికేట్‌లను ఈ అధికారుల పరిశీలనకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అలాగే ధరఖాస్తులను ఆన్‌లైన్ లో http://www.ceoandhra.nic.in > e-Registration > Council Constituency > Form-18 > Fill the form and submit for confirmation ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చుని తెలియజేశారు. పోస్ట్ ద్వారా సమర్పించే ధరఖాస్తుతో పాటు అడిషనల్ డిజిగ్నెటెడ్ అధికారులచే అటెస్టెడ్ చేసిన విద్యార్హతల కాపీలను జతచేయాల్సి ఉంటుందని తెలిపారు. వ్యక్తుల ద్వారా గానీ, పోస్ట్ ద్వారా గానీ బల్క్‌గా ధరఖాస్తులను స్వీకరించడం జరగదని స్పష్టం చేశారు.

గత నెల 10వ తేదీన ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం తూర్పు-పశ్చిమ గోదావరి నియోజక వర్గం పరిధిలో మొత్తం 2,08,248 మంది ఓటర్లు ఉండగా, ఇందులో 1,21,685 మంది తూర్పు గోదావరి జిల్లాలోను, 86,563 మంది పశ్చిమ గోదావరి జిల్లాలోను ఉన్నారని తెలిపారు. అలాగే పురుష ఓటర్లు 1,28,287 మంది, మహిళా ఓటర్లు 79,938 మంది, ఇతరులు 23 మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకూ నియోజక వర్గంలో ఆన్ లైన్ ద్వారా 50,843, ఆఫ్‌లైన్‌లో 7,959 వెరసి 58,802 ఫారమ్-18 క్లెయిమ్‌లు దాఖలైయ్యాయని తెలియజేసారు.

సవరించిన నమోదు షెడ్యూల్ మేరకు ఉభయ గోదావరి జిల్లాల్లో అర్హులైన ఓటర్లు అందరూ ఈ నెల 10వ తేదీలోజాబితాలలో నమోదు పొందాలని డిఆర్‌ఓ సుబ్బలక్ష్మి కోరారు. అలాగే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాద, విశ్రాంత ఉద్యోగుల సంఘాలు ఓటర్లను చైతన్య పరచి నమోదు ప్రక్రియలో సహకరించాలని కోరారు. అలాగే రాజకీయ పార్టీలు, ఉద్యోగుల సందేహాలను ఆమె నివృత్తి చేశారు.

ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు వై.మాలకొండయ్య (బిజేపి), జి.సాయిబాబ (టిడిపి), ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్‌సిపి), డి.శేషుబాబ్జి (సిపిఐ-యం), గుర్తింపు పొందిన సంఘాల ప్రతినిధులువై.వెంకట్రాజు (ఎపిటిఎఫ్), ఆర్.బాపిరాజు, సిహెచ్.శ్రీనివాసరావు (రెవెన్యూ పింఛనర్ల సంఘం), డి.వెంకటరావు (ఎస్‌టియు), పి.సుబ్బరాజు (ఎస్ఎఫ్ఎస్), టివిజిజిఆర్ఆర్ చక్రవర్తి, జె.అప్పారావు (యుటిఎఫ్), యం.పి.ఎస్.బాలసుబ్రమణ్యం(కాకినాడ బార్ అసోసియేషన్) తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)